# దేవునితో నా దైనిక నడక
# 5

## సత్యము

సత్యము! ప్రశ్న సత్యం కాదు; ప్రశ్న దేవుడు. నిత్యుడు, అతీతుడైన దేవుడే పూర్ణమైన సత్యమునకు కర్తయైయున్నాడు. దేవుడు లేనట్టయితే, సత్యం ఉండేది కాదు. మనకు అభిప్రాయాలు, తలంపులు, పరపక్ష ద్వేషాలు ఉండేవీ, కాని దేవుడు లేకుండ ప్రమాణ మేదియు ఉండేది కాదు. దేవుడు లేకుంటే, నీతి సూత్రాలు ఉండేవి కావు. దేవుడు లేకున్నట్టయితే, జీవితానికి అర్థమే – ఉద్దేశమే, ప్రాధాన్యమే, గమ్యమే లేకుండా పోయేదే.

మన నాగరికత నాశనం కావడానికిష్టపడుతుంది కాని ఆలోచించదు, చచ్చేదే. "సంపూర్ణ సత్యం ఏదీ లేదనే" ఉద్దేశాన్ని నేడు 70 శాతం ప్రజలు దిగ మ్రింగారు. "సంపూర్ణ సత్యం ఏదీ లేదనే" సత్యాన్ని వారు నమ్ముతారు. నీవు తెలిసికోగలిగిందంతా నీవు తెలిసికోలేవనేదేనని వారి తలంపు. సత్యాన్ని నమ్మక ప్రేమించకుండ ఉంటే నిత్య ఆత్మ హత్యను చేసికొన్నట్టే. తూర్పును పడమర అని, కుడిని ఎడమ అని పైదాన్ని క్రిందిదని అనడం వెర్రితనం! అంకెలన్నీ సరియైనవి కానట్టయితే, ఏడు అంకెలున్న ఫోనును కూడా డయల్ చేయలేవు! సలహా యిచ్చేవారు, వకీళ్లు, డాక్టర్లు, ప్రీచర్లు రోగులకు. క్లయింట్లకు వారు సత్యం చెప్పినప్పుడే సహాయం చేయగలుగుతారు. కోర్టులో ఒకడు, "సత్యం చెప్పుతానని, సత్యమంతా చెప్పుతానని, సత్యం కాక మరేది చెప్పనని ప్రమాణం చేస్తాడు" నిరాశలో "సత్యం చెప్పండి" డాక్టరు గారూ అని మనం అడుగుతాం. సమాజము, వ్యక్తిగతమైన నిజాయితి సత్యం మీదనే కట్టబడింది. సంపూర్ణమైన సత్యం లేకుంటే, సంపూర్ణమైన అబద్ధము కూడా లేదు. సత్యానికి భయపడని మనుష్యులు అబద్ధాలకు భయపడరు. జీవితం యొక్క అన్వేషణ – సత్యం కొరకు – ప్రతిపాదనకు సంబంధించిన, సంపూర్ణమైన, వాస్తవమైన తిరుగులేని సత్యం! విజ్ఞాన శాస్త్రానికి సత్యాన్ని గూర్చిన ఆశ అవసరం, ఔషధానికి సత్యం కావాలి, జీవితానికి సత్యం కావాలి.

"... నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నా"నని ప్రభువైన యేసు అన్నాడు (యోహాను 14:6); "మీరు ... సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32).

> ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి (యోహాను 1:14).
>
> కృపయు సత్యమును యేసుక్రీస్తుద్వారా కలిగెను (యోహాను 1:17బి).

"సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17).

ప్రేమ గలిగి సత్యము చెప్పుచు (ఎఫెసీ. 4:15ఎ).

"అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన **ఆత్మ** వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును" (యోహాను 16:13ఎ).

ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది (1 తిమోతి 3:15బి).

క్రైస్తవ జీవితానికి సత్యం పునాదియైయుంది. దైనిక నడక "సత్యపు నడక"యై ఉంది. సత్యాన్ని గూర్చి లక్ష్యపెట్టనట్టయితే, దేవుని గూర్చి లక్ష్యపెట్టనట్టే. సత్యము - యేసుక్రీస్తు అను ఒక వ్యక్తియైయున్నాడు. దేవుడు సత్య దేవుడైయున్నాడు. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు గనుక, ఆయన మనకు ఎల్లప్పుడు సత్యమునే తెలియజేస్తూ ఉంటాడు. సత్యాన్ని ఎరిగి, నమ్మి, దానికి లోబడవలెనని దేవుడు మనలను కోరతాడు. దేవుడు అనుభవాలు, ఫీలింగ్స్, లేక భ్రమలకు సంబంధించినవాడు కాదు. దేవునియందలి విశ్వాసము వివేచనతో కూడిన విశ్వాసమై, నమ్మదగిన సాక్ష్యాధారాలమీదను సామాన్య జ్ఞానం మీదను ఆధారపడియుంది. ఫీలింగ్స్ సత్యం యొక్క స్థానంలో నిలువవు. ఎవరు నమ్మకపోయిన సత్యం సత్యమే! సత్యాన్ని అణగద్రొక్కి ఐక్యతను వృద్ధి చేయలేం. మన నాగరికత "సత్యానికి చోటులేని ప్రాంతం." మన నాగరికత సంపూర్ణంగా అదుపు తప్పినదైయుంది!

మనం ఆలకించి, నేర్చుకొని, జీవించాలి. సత్యంవంటి వస్తువు ఏదీలేదు. బహిరంగ సభలో - తాను తప్పైయుండగలడా అని ఒక ఉపన్యాసకుడు అడుగబడ్డాడు. అతడు "అవును" ... తరువాత "లేదు" అని అన్నాడు. ఇంతకు ఆ ప్రశ్న యొక్క ఉద్దేశమేమి? అందరు తప్పైయుంటారు గనుక రైటు ఎవడూ ఉండడనేది. నేను ఎరిగినదంతా నేను ఎరుగలేననేదే అయితే, అప్పుడు జీవితం నిస్సహాయమవుతుంది. మనం వెలి చూపుతో గాక విశ్వాసంతో నడుచుకుంటాం. అయినా "మనమందరం పరలోకం వెళ్లతామని" మన నాగరికత అంటుంది. అది వారు ఎలా ఎరుగగలరు? విశ్వాసంచేత మనం తెలిసికోగలిగే సంగతులున్నాయి. మనం ఎరిగింది రూఢియని తెలిసికోగలమని లూకా వ్రాశాడు (లూకా 1:1-4). నిత్యజీవాన్ని మనం ఎరుగగలమని యోహాను చెప్పాడు (1 యోహాను 5:11-13). "సమస్తం ఎరుగలేమన్నంత" మాత్రాన కొంత ఎరుగలేమని దాని అర్థం కాదు! అయినా, నేను తప్పు కావచ్చు - కాని నేను రైటు కూడా అయ్యుండవచ్చు. ఎఫెసీ. 4:1-6లో పౌలు ఏడు "ఒకట్లను" పేర్కొన్నాడు. ఇక్కడ మనం నిలిచాం!

మనమందరం అనుదినం ప్రార్థించి జవాబు చెప్పగల ప్రార్థనను ఫర్మన్ కీర్లీ యిలా సూచించాడు. "**ప్రభువా**, సత్యాన్ని ప్రేమించడానికి, సత్యాన్ని వెదకడానికి, సత్యాన్ని కనుగొనడానికి, సత్యాన్ని నమ్మడానికి, సత్యానికి లోబడడానికి, సత్యాన్ని ఉపదేశించడానికి, మరియు సత్యమందు ఏకమవ్వడానికి సహాయం చేయండి" ఆమేన్. సత్యాన్ని ప్రేమతో అవలంభించడమే మన మహా గొప్ప ఆధిక్యతయైయుంది.

# సంఘము

## (ఎఫెసీ. 5:21-33)

"మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ. 1:22, 23).

దేవుని సంఘాన్ని మన నాగరికత ఎలా ట్రీట్ చేస్తుందో, ఎలా చూస్తుందో అనేదాన్నిబట్టి భగ్న హృదయంతోను, నీరు నిండిన కండ్లతోను ఈ పాఠం వ్రాయబడింది. సంఘం "రాజకీయంగా కరక్టు" కాదు. అది "లోపల" లేదు; అది "వెలుపల" ఉంది. లోకం సంఘాన్ని దురభిప్రాయంతో చూస్తుంది; లోకం సంఘాన్ని హేళనచేస్తుంది. సహనాన్ని పెంపొందించేవారు మూడు గుంపుల విషయంలో సహనం లేక ఉంటారు: (1) భయంకరంగా చెడిపోయినవారి విషయంలోను, (2) పరిసయ్యుల విషయంలో, (3) సంఘం విషయంలో. నిత్యకృత్యాలకు సంబంధించిన లోకానికి సంఘం సంబంధం కలిగినట్టుగా ఉండదు. ఏదియెలాగున్నా, లోకానికి సంబంధం కలిగియుండాలంటే, సంఘం లోకానికి భిన్నమైనదైయుండాలి. సంబంధం కలిగియుండడం అంటే నిత్యత్వానికి సంబంధించిన సంగతులు చెప్పాలి. సంఘానికి వేరే నాగరికత ఉంటుంది. సంఘం లోకంలో ఉన్నా, లోకానికి సంబంధించింది కాదు. లోక సంబంధమైన సంఘం అనడం దూషణపాలు చేయడమే. సంఘం లోకానికి ఉప్పైయుంది, మరియు లోకానికి వెలుగైయుంది. అది వెలుగు కాకముందు అది ఉప్పైయుండాలి. సంఘం నోటి మాటల ద్వారా యిప్పటికే హింసింపబడుతుంది. ఒకవేళ – మనం అనుకున్న దానికంటె ముందుగానే – అది భౌతికంగా కూడా హింసింపబడవచ్చు. నీవు సిద్ధమేనా? "మర్యాదగల" క్రైస్తవ్యానికి యిది సమయం కాదు.

మతం కూడా సంఘాన్ని నిరాకరిస్తుంది. "క్రొత్త నిబంధన సంఘం నేడు ఉండలేదు. అది ఉండగలిగినట్టయితే, అది మనకు అక్కరలేదు" అని అనేకులు తలంచుతారు. అది నేడు ఎందుకు ఉండలేదు? దేవుడు యింకను దేవుడయ్యే ఉన్నాడా? క్రీస్తు సిలువ యింకను సువార్తయేనా? సువార్త యింకను రక్షింపగలుగుతుందా? అపొ. 2లో (పెంతెకొస్తు దినాన) దేవుడు "సంఘపు పనిలోనికి" వచ్చాడు. దేవుడు "సంఘపు పనిలోనుండి" బయటికి వెళ్లాడనే ఒక్క లేఖనాన్ని నాకు చూపు! మత శాఖలకు లేఖనానుసారమైన ఆధారమే లేదు. దేవుడు ఎన్నడే "మతశాఖల పనిలోనికి" దిగలేదు. దేవుడు తొలి సంఘాన్ని చేసినప్పుడు, ఆయన దానిని సరిగా చేశాడు. మతశాఖలు మనుష్యులనుండి వచ్చాయి. దేవుడు తన సంఘమందు విఫలుడైయుంటే, మనుష్యులు తమ మతశాఖలలో ఎలా విజయం పొందగలరు? ఇలాటిది మహా గొప్ప స్థాయికి చెందిన అతిశయమైయుంటుంది! క్రీస్తు సంఘానికి తప్ప మరి దేనికిని నేను సభ్యుడనై యుండను. ఏ

మతశాఖలోను నేను సభ్యుడనైయుండ యిష్టపడను. రక్షింపబడినవారు యింకను సంఘానికి చేర్చబడుతునే ఉన్నారు (అపొ. 2:41, 47). సత్యంవలెనే, క్రీస్తు శరీరం (సంఘం) కూడా కాలము, స్థలము, జనములనే వాటన్నిటికి అతీతంగానే ఉంటుంది. రక్షింపబడినవారే సంఘం. సంఘాన్ని విడిచినప్పుడు జనులు దేవుని విడిచిపోయినట్టు తలంచరు, అయితే వారు సంఘాన్ని విడిచినవారే. సంఘాన్ని గూర్చిన తేటైన దృక్పథం లేకుండ, నీవు క్రీస్తు ప్రభువుని అవగాహన చేసికొనలేవు. ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మం పొందాం గనుక మనమందరం క్రీస్తులోనికే బాప్తిస్మం పొందాం. క్రీస్తు జీవితంతో పాటు నడిచే సంఘంలోనే నేను సభ్యుడనై యుండగోరతాను.

1960నుండి "నేను యేసును ప్రేమిస్తాను, అయితే నేను సంఘాన్ని ద్వేషిస్తాను" అని మత ప్రపంచం సగౌరవంగా చెప్పుకొంది. ఇది ఎలా సాధ్యం? అది లేఖనాను సారమయ్యింది కాదు – క్రీస్తును ఆయన సంఘాన్ని నీవు వేరుచేయలేవు. దానికి అర్థమేలేదు. నా భార్య వద్దన్న చోటికి నేను వెళ్ళను. నన్ను అవమానపరచండి. కాని నా భార్యను అవమానపరచవద్దు! నా భార్య నా కీర్తియు నా ఆనందమునైయుంది. "నేను నమ్ముతాను, అయితే నేను దానికి చెందను" అని అపార్థం చేసికొన్న వ్యక్తులు గర్వంగా చెప్పుకొంటారు. నీవు నమ్మి చెందకుండ ఉండలేవు. విశ్వాసులు చెందినవారైయుంటారు! జనులు నమ్మరు గనుక దానికి చెందరు. దేవుడు లోకంచే అంగీకరింపబడాలంటే, ఆయన సంఘంలో మహిమపరచబడాలి!

వివాహంవలె, సంఘం వెళ్లిపోదు. ప్రతి దినం, ప్రతి సమాజంలో మరో స్థానిక సంఘం పుట్టుకొస్తుంది – ఏ సిద్ధాంతం లేదు, ఏ పేరు లేదు, ఏ చరిత్ర లేదు, ఏ పారంపర్యము లేదు! తన సొంత సంఘాన్ని స్థాపించుకొనడానికి ఏ మానవుడైనా (గుంపైనా) ఎవరు? తన సంఘానికి వేరుగా దేవుడు ఏదియు జరిగించడు.

> భూమిమీద దేవునికి ఒక జనం తప్ప వేరే లేరు.
> ఆయన వారికి ఒకే గ్రంథాన్ని యిచ్చాడు.
> ఒక్క కుటుంబంగా ఉండమని ఆయన వారికాజ్ఞాపించాడు.

## సంఘము దైవికమైనది

"సంఘము దైవికమైనది": ఈ ప్రతిపాదన నీ చెవులలోనికి యింకనిమ్ము. "ఈ మాటలు మీ చెవులలో నాటనియ్యుడి" (లూకా 9:44). సంఘము దైవికమైనది! క్రొత్త నిబంధనలో సంఘము పవిత్రమైన సంస్థయైయుంది. దేవుడు సంఘాన్ని ప్రేమిస్తాడు, క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తాడు. నేను సంఘాన్ని ప్రేమిస్తున్నా! సంఘము దేవుని గూర్చిన సత్యమైయుంది. సంఘము ద్వారా దేవుని నానావిధమైన జ్ఞానము యిప్పుడు తెలియబడవలెనని అది ఉద్దేశింపబడింది (ఎఫెసీ. 3:9–11). సంఘము స్థిరమైన పునాదికలదై, ఆత్మ నింపుదల గలదై, నరకాన్ని–రుజువు చేయునదై, పరలోకంచే బంధింపబడినదై ఉంది (మత్తయి 16:13–19 చూడు). దేవుడు అత్యుత్తమమైన ఈవియైయున్న (క్రీస్తు) సంఘాన్ని విడిపించాడు (యోహాను 3:16; 2 కొరింథీ. 9:15). లోకం యొక్క అత్యున్నతమైన క్రయ ధనం (క్రీస్తు రక్తము సంఘాన్ని కొన్నది; అపొ. 20:28; ఎఫెసీ. 5:25; 1 పేతురు 1:18, 19).

సంఘమను శరీరమునకు క్రీస్తు శిరస్సైయున్నాడు (కొలస్సీ. 1:18). మహిమాయుక్తమైన సంఘాన్ని ప్రభువు తనకొరకు ప్రతిష్ఠించుకుంటాడు (ఎఫెసీ. 5:27). భార్య భర్తల మధ్య ఎలా బాంధవ్యం ఉంటుందో, క్రీస్తు సంఘముల మధ్య అదే బాంధవ్యం నిలిచియుండాలి (ఎఫెసీ. 5:31-33).

అపొస్తలుల కార్యాలనుండి ప్రకటన గ్రంథంవరకు, బైబిలు సంపూర్ణంగా సంఘ జీవితం మీద దృష్టి కేంద్రీకరించబడింది. సంఘానికి వెలుపల దేవుడు ఏ పనిని చేయ నట్టున్నాడు. యేసును వెంబడించడానికి ఒకడు ఆయన సంఘానికి చెందినవాడై యుండాలి, దాని క్రమానికి తన్ను లోబరచుకొనేవాడైయుండాలి. ఆత్మ ఏమి చేస్తున్నాడో దానిని ఆ శరీరంలో మాత్రమే కనుగొనగలం. సంఘం దైవికమయ్యింది. “క్రీస్తు లేని సంఘం,” “సంఘం లేని క్రీస్తు” – రెండును తప్పే. సంఘము ఒక వ్యక్తి (క్రీస్తు), ఒక ప్రకటన (సువార్త), మరియు ఒక ప్రజలు (మనము)నై యుంది. సంఘం దైవికమైనదని ఎరిగి దానిని గాఢంగా ప్రేమించి, మన పిల్లలకు కూడా అదే విషయం నేర్పించాలి.

## క్రైస్తవ్యం ఐక్యపరచబడిన జనమై (సంఘమై)ఉంది

క్రైస్తవ్యం సంఘమునకు వెలుపల లేక సంఘమునకు దూరంగా జీవించ వీలుపడదు. క్రైస్తవ్యం ఒకటి, “సంఘ సంబంధం” మరియొకటి కానేరదు. క్రైస్తవ్యం అటు రహస్యమైనది యిటు బహిరంగమైనది. దేవుని కుటుంబం సంఘం కాకపోతే, మరి అది ఏమై ఉంటుంది? ఒక సైనికుడు సైన్యానికి వేరుగా సైనికుడై ఉండడు. ఆత్మసంబంధమైన భక్తి అనేది జనంతో కూడినది; క్రైస్తవ్యం కూడా జనంతో కూడినదే. మత సంబంధమైన లోకము ప్రాథమికంగా దీన్ని నిర్లక్ష్యపెడుతుంది. సంఘము వద్దకు నిన్ను తోడుకొనిరానిదేదైనా దేవునినుండి వచ్చింది కాదు. రక్షింపబడినవారు ఒక శరీరంలోనికి పిలువబడ్డారు. సంఘము ఒక శరీరము, కుటుంబము, సమాజమై ఉంది. మనం దేవుని జనులము. క్రైస్తవ జీవితాన్ని ఒంటరిగా జీవించడానికి దేవుడు ఎన్నడు ఆహ్వానించలేదు. లేఖనాలన్నిటిలో, దేవుడు తన ప్రజలను ఐక్యపరచబడిన జనం యొక్క సెట్టింగ్‌గా పిలిచాడు. ఆయన అబ్రాహాము కుటుంబాన్ని, తరువాత ఇశ్రాయేలు జనాంగాన్ని, తరువాత సంఘాన్ని కోరుకున్నాడు. స్వార్థపరత్వానికి సమాజమే జవాబు. క్రీస్తు శరీరంలో ఎవరును వదలిపెట్టబడరు. ఐక్యపరచబడిన జనములో నీవు సరిగా ఉన్నప్పుడు వ్యక్తిగతమైన భాగము సరిగా ఉంది. సమర్పణ వృద్ధి కాకమునుపు సమాజం ఉండి తీరాలి. శరీరం మాత్రమే సభ్యులను సంపూర్ణులుగా చేయగలదు. వ్యక్తిగతమైన స్తుతి ముఖ్యమయ్యిందే, అయితే నమ్మకమైన ప్రజలకు అది చాలదు. ఎక్కువ స్వయం ప్రతిపత్తిచే రూపొందింప బడినా, ఒక వ్యక్తి దాన్ని ఎన్నడు పూర్ణంగా నెరవేర్చలేదు.

క్రీడల సందర్భంలో జనముల గుంపులు, ఉల్లాసం అనేవి ఉండవచ్చు అయితే నిజమైన సమాజం అక్కడ ఉండదు ఉండనేరదు. ఆ గుంపుల్లోని జనులు ఒకరినొకరు ఎరుగరు సరిగదా. ఒకరినొకరు పట్టించుకోరు. మనం ఒక గుంపు అనుకో ... మనం సంఘమైయుంటామా? సమాజంగా సంఘానికి దాని సొంత జీవితం ఉంటుంది. మనం ఎవరిమో మనకు తెలియాలి, మనం ఎవరివారమో, మనం ఎందుకున్నామో మనకు

తెలియాలి. సంఘంలో మాత్రమే క్రైస్తవులు దేవుని మహిమపరచుతారు. “క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక” (ఎఫెసీ. 3:21).

“శరీరం” యొక్క భావనను మనం గ్రహించాలి. కట్టడంలోని రాళ్లు అని దేవుడు మనలను పిలుస్తున్నాడు; ద్రాక్ష తోటలో పనివారినిగాను, సైన్యంలోని సైనికులుగాను ఆయన మనలను సూచిస్తున్నాడు. వీటన్నిటికంటెను అతి శ్రేష్ఠమైన రూపకంలో ఆయన క్రైస్తవులను “శరీరము” అని సూచిస్తున్నాడు (రోమా 12; 1 కొరింథీ. 12; ఎఫెసీ. 4; 1 పేతురు 3). శరీరమనేది అద్భుతమైన జీవాంగము. భూమిమీద అలాటిది మరేదియు లేదు. దానికి వెవ్వేరైన సభ్యులున్నా, వారు సమానమైనవారై ఉంటారు. తక్కువగా ఎంచబడిన భాగాలు మరి ఘనమైనవిగా ఉంటాయి. శరీరంనుండి తుంచివేయబడితే శరీరపు అవయవాలు పనిచేయవు. అలాగే సంఘం శరీరంగా పని చేయనట్లయితే, గాఢమైన సమస్యలు ఎదురౌతాయి. వ్యక్తిగతంగా ఆత్మ సంబంధమైన కృపావరాలు అనుగ్రహింపబడింది శరీరం కొరకే గాని, వ్యక్తుల కొరకు కాదు. బాధింపబడిన ఒక అవయవం శరీరమంతటిని బాధిస్తుంది. కలిసి పని చేసినప్పుడే సంఘం పని చేస్తుంది.

ఎవరైనా ఒక గుంపులో చేరినట్టయితే, దాని గమ్యాలను అతడు అంగీకరిస్తాడు, దాని రూల్స్‌ను అతడు పాటిస్తాడు. “నాకు యిష్టం వచ్చినట్టు నేను చేస్తాను, అది యితరులను బాధించదు” అని ఒక శరీరంలోని భాగంగా ఎవడును చెప్పజాలడు. శరీరంలో ఒక అవయవం బాధపడితే, అన్నీ బాధపడతాయి. సహోదరునికి అభ్యంతరం కలిగించే పరిస్థితిలో, మాంసం కూడా తిననని పౌలు అన్నాడు (1 కొరింథీ. 8:13). శరీరం యొక్క అవసరతలు, హక్కులు వ్యక్తులకున్న వాటిని రద్దు చేస్తాయి.

## సంఘము స్థానికమయ్యింది

సంఘము శరీరమైయుంది. సంఘము స్థానికమయ్యింది కూడా. స్థానిక సంఘం యొక్క విలువను తక్కువ మంది గుర్తిస్తారు. అనేకుల హృదయాల్లో స్థానిక సంఘమనేది చివరిది, అల్పమైనది. అవును, “సార్వత్రిక సంఘముంది.” దేవుని సంఘం యొక్క జాబితా – “గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథం” పరలోకంలో ఉంది. ఏదియెలాగున్నా, మన భూ సంబంధమైన సంబంధం స్థానికమయ్యిందే. “స్థానికమైనదాన్ని” నిరాకరించి నీవు “సార్వత్రికమైన” దానిలో భాగమైయుండ వీలుపడదు. నేడు ప్రజలకు దీనికి భిన్నమైన సెంటిమెంటల్ ఫీలింగ్స్ వచ్చాయి. వారికి స్థానిక సంఘం పెద్ద ప్రయోజనం లేకుండాపోయింది. స్థానికంగా ఉన్నవారే సార్వత్రికంలో ఉంటారు. సంఘం స్థానికంగానే ఉంటుంది. చివరికి స్థానిక సంఘానికి ప్రయోజనకరంగా లేనిది ఏదీ దేవునినుండి కలిగింది కాదు! ప్రకటన 1:4లో “ఆసియాలో ఉన్న ఏడు సంఘాలను” గూర్చి తెలుపబడింది. యెరూషలేములో స్థానిక సంఘం క్రొత్త నిబంధనలో సహోదరులు కదలినప్పుడు (ప్రయాణం చేసినప్పుడు), వారు మొదట స్థానిక సంఘాన్ని కనుగొన్నారు.

దేవునితో మన దైనిక నడక “స్థానిక సంఘం నడకయైయుంది.” సహోదరులు సంఘ హాజరు విషయమై ఆందోళన చెందుతూ ఉంటారు. ఎందుకంటె అనేక స్థలాల్లో

అది పడిపోతూ ఉంటుంది. నమ్మకమైన దైనిక నడకగల సహోదరులతో "సంఘం హాజరు సమస్య" ఉండదు. ఆదివారం వచ్చినప్పుడు దేవుడు ఎక్కడున్నాడు? సంఘ కూడిక వద్ద. దేవునితో నడిచేవారు ఆదివారమున ఎక్కడ ఉన్నారు? సంఘంలో! సార్వత్రిక సంఘ సభ్యత్వం కంటె, స్థానిక సంఘ సభ్యత్వం ఎన్నుకొన వీలుంటుంది. ఒక సభ్యుడు స్థానిక సంఘానికి చేసే మహా గొప్ప ఉపకారం తాను ఎదుగుటయే. సంఘాలు దానిలోని సభ్యులకంటె శ్రేష్ఠంగా ఉండనేరవు. "పెద్దదిగా" ఎదగాలంటే, సంఘం ఏపుగా ఎదగాలి. గొప్ప సంఘాన్ని బలహీనులైన సభ్యులతో నీవు కలిగియుండలేవు. ప్రభువు సంఘంలో ప్రతి ఒక్కరు ఏదో ఒకటైయుంటారు! మన దైనిక నడక దేవుని కృపలకు గృహ నిర్వాహ కులమైయుండడంతో కూడినదై ఉంటుంది; అది స్థానిక సంఘంలోనే జరిగించబడుతుంది. తన క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని సంఘ ఆధిక్యతకంటె ఎక్కువగా భావించే ఏ సభ్యుడైనా, ప్రభువు కంటె తనను ఎక్కువగా ఎంచుకొనేవాడైయుంటాడు. ఇతరుల కొరకు అది జీవించినప్పుడే సంఘము సంఘమైయుంటుంది. ఎవడు తనమీదను ప్రభువుమీదను ఒక్కసారే దృష్టిని కేంద్రీకరించలేడు. గొప్పవారు బహిరంగంలో పెద్దగా ఉంటారు, వ్యక్తిగతంగా యింకా పెద్దవారైయుంటారు. క్రైస్తవ్యం స్థానిక సంఘంతో ఆరంభమై స్థానిక సంఘంతో అంతమౌతుంది. స్థానిక సంఘానికి గాఢమైన సమర్పణ చేసికో. తన సంఘానికి వేరుగా క్రీస్తు ప్రభువు ఏమియు చేయడు. స్థానిక సంఘానికి తన్ను తాను సమర్పించు కోకుండ ఎవడును ఆత్మ సంబంధంగా ఎదుగలేడు. నీవు నాకు అవసరం ... నేను నీకు అవసరం: అది సంఘం!

## శిష్యత్వం

శిష్యులుగా ఉండడం కంటే క్రీస్తు ప్రభువు సంఘాన్ని మరి దేనితోను నీవు కట్టలేవు. తన శిష్యులు లేకుండ యేసు నేడు ఏమియు చేయడు. శిష్యులనుగా చేయుమని గ్రేట్ కమీషన్ మనకు తెలుపుతోంది (మత్తయి 28:18-20). ప్రాథమికంగా సంఘం యిక్కడ రెండు పనులు చేయాలి: (1) ఆత్మలను రక్షణలోనికి నడిపించడం (2) పరిశుద్ధులను చేయడం. సంఘం యిది కాకుండ మరి దేన్నైనా చేస్తుంది! "అంతియొకలోని శిష్యులు మొదటిగా క్రైస్తవులనబడ్డారు" (అపొ. 11:26బి). ఆది సంఘం శిష్యులనుగా చేసింది. నవీన సంఘం తీర్మానాలను చేయుమని కోరుతుంది. ఆది సంఘంలో వారు "సామాన్యులు," నవీన సంఘంలోని వారు "స్వప్రయోజనమునకు సరకులు కొనేవారు." చనిపోడానికి యేసు మనలను సిలువ చెంతకు పిలిచాడు. మనకు యిష్టం వచ్చినట్టు జరిగించడానికి ప్రజలు నేడు మనలను పిలుస్తున్నారు.

> "-ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును" (లూకా 9:23బి-24).

లోకం "ఆత్మ గౌరవాన్ని" ఉపదేశిస్తుంది. తనను తాను ఉపేక్షించుకోమని క్రీస్తు బోధించాడు. డ్యూటీ, నమ్మకత్వం, సమర్పణ, త్యాగము అనేవి శిష్యులను రూపిస్తాయి. "దానిలో నాకేముంది?" అని లోకం అడుగుతోంది. దేవుడు మనలను తన వద్దకు పిలుస్తాడు.

సమాజం ద్వారా లోక రక్షణ విస్తరిస్తుంది. మనం ఒక పరిచర్య కలిగి యుండము, మనమే పరిచర్యయైయుంటాం (1 పేతురు 4:10, 11). జట్టు ఆటల్లో "నీ స్థానాన్ని నీవు ఆడు" అని ఆటగాంగ్రకు చెప్తుతాం. ప్రతి స్థానిక సంఘానికి తన భాగం చేస్తూ ఉండే సభ్యుడు కావాలి. తన్ను రక్షింపగోరువాడు తన్ను పోగొట్టుకోవాలి. శిష్యులు బ్రదకడానికి చావవలసియుంటారు (1 కొరింథీ. 15:31). సంఘంలో ప్రతి సభ్యుడును యాజకుడును, సేవకుడునై ఉంటాడు. వారి మొత్తము భాగాలకంటె ఎప్పుడును హెచ్చుగానే ఉంటుంది. దాని సభ్యులు శిష్యులుగా పని చేయునంత కాలము సంఘము ఏమి చేయనేరదు. ఆది సంఘానికి సమర్పణ ఉండింది; నవీన సంఘానికి కమిటీలు ఉన్నాయి.

సంఘాన్ని మనం "మిగిలిపోయిన" వాటితో కట్టలేం. దేవుడు "చివరికి, అల్పానికి" దిగజార్చ బడనేరడు. "శరీరము" అనే భావన బాధ్యతను ఆదేశిస్తుంది. "క్రీస్తు సంఘం" "నా సంఘం" కూడా కావాలా. "వారానికి ఒక గంట ఆరాధన సమాజంగా సంఘాన్ని మార్చకూడదు." సంఘాన్ని వరుసనే మీటింగులు జరిపే సంస్థగా వెలుపట ఉన్న లోకం తలంచే అవకాశముంది. ఆది సంఘం సంఘాన్ని తమ జీవితంగా చూచింది. క్రీస్తు సంఘం నా సంఘంగా కూడా ఉండాలి. "ఉగ్రతలేని దేవుడు పాపంలేని మనుష్యులను సిలువలేని క్రీస్తు యొక్క పరిచర్యల ద్వారా రాజ్యంలోనికి తీసికొని వచ్చాడని" Richard Niebuhr చెప్పుకున్నాడు.[1] నేటి తెలివి తక్కువ తనం యిదే. బైబిలు సంఘంలో "నేను చెందాను," "నేను ప్రేమిస్తాను, ప్రేమించబడతాను." మరొక థెరపీ గ్రూపుగానో, రాజకీయపు ముఖమండపంనో లోకాన్ని రక్షిస్తానసే శోధనతో నేటి సంఘం ఉన్నట్టు కన్పిస్తుంది. సంఘం సువార్తను ప్రకటించి జీవించడానికి పిలువబడింది. ఏ దినానికి ఆ దినమే నమ్మకంగా ఉండు.

నేను ఆశీర్వదింపబడ్డాను. నేను సంఘంలోనే పెంచబడి సంఘాన్ని "ప్రేమించ నేర్పించబడ్డాను." నా జీవితమంతటిలో సంఘమే "మారనిదై"యుంది. సంఘం లేకుండ ప్రజలు ఏమి చేస్తారు?

## వచ్చి, నాతో నడువుము.

"అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము; ... " (ప్రకటన 2:4, 5).

సూచన

[1] H. Richard Niebuhr, *The Kingdom of God in America* (New York: Harper & Row, 1959), 193.